నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

మంగళవారం 20 జూన్ 2023
TUESDAY, JUNE 20, 2023 | SURYAPET | పేజీలు PAGES : 12



నాగారం మండలం ఈటూరు గ్రామంలో మొక్క నాటుతున్న విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, కలెక్టర్ వెంకట్రావ్ తదితరులు

8లో..

## చక్క'బడి'న చదువులు

- స్వరాష్ట్రంలో అందుబాటులోకి వచ్చిన కేజీ టు పీజీ ఉచిత విద్య
- కార్పొరేట్ స్థాయిలో గురుకులాలు ఏర్పాటు
- సర్కారు స్కూళ్లు, హాస్టళ్లలో సన్నబియ్యంతో రుచికరమైన భోజనం
- మన ఊరు -మన బడితో సకల వసతులు.. ఆంగ్ల మాధ్యమంలో బోధన
- చేరువైన మెడికల్, నర్సింగ్ విద్య
- రాష్ట్ర అవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా నేడు విద్యా దినోత్సవం
- నల్లగొండలో పాల్గొననున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి
- ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులు

3లో..

# నాడు విధ్వంసం.. నేడు పచ్చదనం

- స్వరాష్ట్రంలోనే పర్యావరణ పరిరక్షణ
- సీఎం కేసీఆర్ సారథ్యంలో హరిత విప్లవానికి నాంది
- దేశంలో అత్యధిక గ్రీన్ రెవల్యూషన్ సాధించిన రాష్ట్రం తెలంగాణ
- ప్రభుత్వ సంకల్పానికి పచ్చని చెట్లే సాక్షి
- భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదు.. మంచి వాతావరణం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- ఈటూరు, గాంధీనగర్‌లో ఘనంగా హరితోత్సవం



హుజూర్‌నగర్‌లో విద్యార్థులతో కలిసి మొక్క నాటిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

70 ఏండ్ల పరాయి పాలనలో ధ్వంసమైన పర్యావరణానికి తెలంగాణ హరితహారం గొప్ప వరమని, నేడు ఆ ఫలితాలు కండ్ల ముందు సాక్షాత్కరిస్తున్నాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సోమవారం సూర్యాపేట పట్టణ పరిధి గాంధీనగర్, నాగారం మండలం ఈటూరులో నిర్వహించిన హరితోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదో విడుత హరిత హారం కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ 2014కు ముందు మొక్కలు నాటే కార్యక్రమం అటవీ శాఖకే పరిమిత మయ్యేదని, నాటి పాలకులు పచ్చదనం పెంపుకోసం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమం నడిపించిన తీరు గానే, హరితోద్యమం ద్వారా పెద్ద ఎత్తున ప్రజలతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దశాబ్దాల పాటు కరువు ప్రాంతంగా మారిన తెలంగాణ నేడు పచ్చని పంటలు, దట్టమైన చెట్లతో చూడముచ్చటగా ఉందంటే హరితహారం కార్యక్రమమేనని చెప్పారు. అతి తక్కువ కాలంలో దేశంలో అత్యధిక గ్రీన్ రెవల్యూషన్ సాధించిన రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, కాలుష్యం, అనారోగ్యాల నుంచి రక్షించుకోవడానికి చెట్లు ఎంతో దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

– సూర్యాపేట రూరల్/నాగారం, జూన్ 19

